24గంటల్లో 6.53 కోట్ల నగదు జప్తు

నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుంచి రూ. 12.49 కోట్ల నగదు సీజ్

సిటీబ్యూరో, ఏప్రిల్ 6(నమస్తే తెలంగాణ) : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో భారీగా నగదు పట్టుబడుతున్నది. 24గంటల వ్యవధిలోనే జిల్లాలో నిర్వహించిన తనిఖీల్లో ఏకంగా రూ. 6.53 కోట్ల నగదును జప్తు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా ఒక్క రోజులోనే రూ. 6,53,35,400 కోట్లు సీజ్ చేయగా.. నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచి ఇప్పటివరకు రూ. 12,49,27,270 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు మరో రూ. 1.73 కోట్ల విలువ కలిగిన వస్తువులు, రూ. 19,358 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకోగా, 139 మందిపై కేసులు నమోదు చేసి 134 మందిని అరెస్ట్ చేశారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 269 ఫిర్యాదులు రాగా పరిష్కరించారు. 181 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్ పేర్కొన్నారు. జిల్లాలో వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసు అథారిటీ, ఐటీ శాఖ, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు.

మహిళను హత్య చేసి పూడ్చిపెట్టాడు

శంషాబాద్ మండలం సంఘీగూడలో ఘటన

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 6: ఓ మహిళను దారుణంగా హత్య చేసి పూడ్చిపెట్టిన ఘటన శనివారం శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. సీఐ నరేందర్‌రెడ్డి కథనం ప్రకారం... పాలమాకుల గ్రామానికి చెందిన గూడెపు యాదమ్మ(48) గత నెల 27న ఇంట్లో నుంచి రాళ్లగూడలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్తున్నానని చెప్పింది. సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు రాళ్లగూడకు వెళ్లిన యాదమ్మ శంషాబాద్ బస్‌స్టాండ్‌లో షాద్‌నగర్ వైపు వెళ్లే బస్సు ఎక్కి మార్గమధ్యలో పెద్ద షాపూర్ వద్ద బస్సు దిగినట్లు సీసీ పుటేజ్‌లో ఉంది. కానీ, అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లిందో సీసీపుటేజ్ లేకపోవడంతో పోలీసులు కేసును సీరియస్‌గా తీసుకున్నారు. కాగా, సంఘీగూడ గ్రామానికి చెందిన ఇటుకబట్టి వ్యాపారి శంకరయ్య తన భార్యకు తెలియకుండా మరో మహిళతో కలిసి యాదమ్మ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. యాదమ్మ వద్ద మొత్తం 2.5 లక్షల రూపాయలు రెండు దఫాలుగా అప్పుగా తీసుకున్నాడు. ఈ క్రమంలో ఆమె డబ్బులు ఇవ్వాలని అడుగుతుండటంతో మార్చి 27న పెద్ద షాపూర్ బస్‌స్టాండ్ నుంచి శంకరయ్య ద్విచక్ర వాహనంపై యాదమ్మను తన వ్యవసాయ భూమి వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరి మధ్య డబ్బుల విషయమై మాటామాట పెరగడంతో కోపంతో ఊగిపోయిన శంకరయ్య పారతో ఆమె తలపై బలంగా కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తరువాత తన వద్ద ఉన్న జేసీబీ సహాయంతో వ్యవసాయ భూమిలోనే పూడ్చిపెట్టాడు. మృతదేహాన్ని పోలీసులు జేసీబీ సహాయంతో బయటకు తీశారు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యాదమ్మ(ఫైల్)

'హిట్ అండ్ రన్'లో వ్యక్తి మరణం

ఇద్దరి పైకి దూసుకెళ్లిన కారు

ఓ వ్యక్తి మృతి, మరో వ్యక్తికి స్వల్ప గాయాలు

మాదాపూర్, ఏప్రిల్ 6: కేబుల్ బ్రిడ్జి వంతెనపై శుక్రవారం రాత్రి 12:30 సమయంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి రోడ్డుపై సెల్ఫీ దిగేందుకు కెమెరా ఆన్ చేస్తుండగా అతి వేగంగా వచ్చిన ఓ కారు ఇరువురిని ఢీకొట్టింది. దీంతో ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ ఘటన శుక్రవారం రాత్రి మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.. శనివారం విలేకరుల సమావేశంలో మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ కేసు వివరాలను వెల్లడించారు. పర్వత్‌నగర్‌కు చెందిన అనీల్ కుమార్ (27) డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఎస్ఆర్ నగర్‌లోని సాయిబాబ నగర్‌కు చెందిన అజయ్ (25) ఈ నెల 5న రాత్రి 12:30 గంటల సమయంలో కేబుల్ బ్రిడ్జి మీదకు వచ్చి ద్విచక్ర వాహనాన్ని పక్కన పార్కింగ్ చేశారు. ఇద్దరు రోడ్డు ప్రక్కన తన జేబులో ఉన్న సెల్ ఫోన్ తీసి సెల్ఫీ దిగేందుకు కెమెరాను ఓపెన్ చేస్తుండగా ఏపీ 28 డీవీ 7999 ఎరుపు రంగు ఇన్నోవా కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో అతి వేగంగా నడపడంతో అనీల్ కుమార్ పై దూసుకెళ్లగా హిట్ అండ్ రన్ ఘటన చోటు చేసుకుంది. అజయ్‌కి స్వల్ప గాయాలు కావడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరువురిని మాదాపూర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. దీంతో అనీల్ కుమార్ చికిత్స పొందుతూ మృతి చెందగా అజయ్ చికిత్స అనంతరం డిశ్చార్జి అయ్యాడు. దీంతో పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా కారును గుర్తించగా బంజారాహిల్స్‌కు చెందిన వెంకట్‌రెడ్డి అనే వ్యక్తి పేరుతో రిజిస్టర్ అయి ఉంది.

కాగా పోలీసులు వెంకట్‌రెడ్డిని అదుపులోకి తీసుకొని విచారించగా కారును తన స్నేహితుడికి ఇచ్చినట్లు తెలిపాడు. దీంతో పోలీసులు ప్రమాదానికి గురైన కారు డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. కారు డ్రైవర్ పట్టుబడ్డ అనంతరం వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. కేబుల్ బ్రిడ్జిపై వాహనాలను పార్కింగ్ చేయడం, సెల్ఫీలు దిగడం కాని చేయరాదని.. దీని వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడంతో పాటు రూ. వెయ్యి జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు.

భూ ఆక్రమణ ఆరోపణలు అవాస్తవం

సిటీబ్యూరో, ఏప్రిల్ 6: జూబ్లీహిల్స్ జర్నలిస్టు కాలనీలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తాను స్థలాన్ని కొనుగోలు చేశానని, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించారంటూ..వచ్చిన ఆరోపణలు అవాస్తవమని జర్నలిస్ట్ కాలనీకి చెందిన పురుషోత్తం రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాట్ నంబర్ 7,8తో పాటు వాటి వెనకాల ఉన్న స్థలాన్ని తాను సీనియర్ పాత్రికేయుడి నుంచి కొనుగోలు చేశానని, 2009లో అప్పటి ప్రభుత్వం రూపొందించిన జీవో 166 ప్రకారం తన ఇంటి వెనకాల ఉన్న ఖాళీ స్థలాన్ని క్రమబద్ధీకరణ కూడా చేయించుకున్నామని తెలిపారు. అయితే వాస్తవాలు తెలుసుకోకుండా షేక్‌పేట్ తాసీల్దార్ అనితారెడ్డి తన పై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. తాను స్థలానికి సంబంధించిన పత్రాలు చూపుతానని చెప్పినా అవకాశం ఇవ్వకుండా, ఎలాంటి విచారణ చేయకుండానే తన పై భూ కబ్జా కేసు పెట్టారని తెలిపారు. తన ప్రాపర్టీని ధ్వంసం చేయడమే కాకుండా తనను అప్రతిష్ట పాలు చేశారని ఆరోపించారు. ఇప్పటికీ తన స్థలంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ హెచ్చరిక బోర్డును తొలగించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మెట్రో పిల్లర్‌ను ఢీకొట్టిన లారీ

ఖైరతాబాద్, ఏప్రిల్ 6 : వేగంగా వచ్చిన ఓ లారీ మెట్రో పిల్లర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటన పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... శనివారం ఓ లారీ వేగంగా వచ్చి అదుపు తప్పి పంజాగుట్ట పీఎస్ ఎదురుగా ఉన్న మెట్రో పిల్లర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ ముందు భాగం ధ్వంసం కాగా, లారీ డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని లారీని తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ లైసెన్స్ సృష్టించి, ఔషధాల తయారీ

ఫార్మా కంపెనీ డైరెక్టర్‌పై కేసు నమోదు

సిటీబ్యూరో, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): నకిలీ లైసెన్స్‌ను సృష్టించి.. అనుమతి లేకుండా ఔషధాలు తయారు చేసి, మార్కెట్‌లో విక్రయిస్తున్న ఓ ఫార్మా కంపెనీ డైరెక్టర్‌పై డ్రగ్ కంట్రోల్ అథారిటీ(డీసీఏ) అధికారుల ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు చీటింగ్, ఫోర్జరీ కేసులు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే... జీడిమెట్లలోని సుభాష్‌నగర్‌లో అనుమతి లేకుండా ఔషధాలు తయారు చేస్తూ, విక్రయిస్తున్న 'ఒవైడ్ ఫార్మాకెమ్ ప్రై.లి' అనే ఫార్మా కంపెనీపై డీసీఏ అధికారులు ఈనెల 3,4న రెండు రోజుల పాటు దాడులు జరిపి, రూ.23.93లక్షల విలువైన ఔషధాలను సీజ్ చేశారు. ఈ మేరకు డీసీఏ అధికారులు లోతుగా దర్యాప్తు జరపగా, ఆ ఫార్మా కంపెనీకి సంబంధించిన లైసెన్స్ నకిలీదని నిర్ధారణ జరిగింది. సదరు ఫార్మా కంపెనీ డైరెక్టర్ నరసపల్లి రాముడు ఈ నకిలీ లైసెన్స్‌ను సృష్టించి, ఫార్మా చట్టాలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతి లేకుండా ఔషధాలు తయారు చేసి, మార్కెట్లో విక్రయిస్తున్నట్లు తేలింది. దీంతో డీసీఏ అధికారులు ఫార్మా కంపెనీ డైరెక్టర్ నరసపల్లి రాముడుపై జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఫార్మా కంపెనీ డైరెక్టర్‌పై ఐపీసీ 420(చీటింగ్), 468(ఫోర్జరీ)సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం

పీర్జాదిగూడ, ఏప్రిల్ 6: రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లికి చెందిన సూరజ్ రాజన్ కుమారుడు సాయి గణేశ్ (20) అనురాగ్ యూనివర్సిటీలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. శనివారం మధ్యాహ్నం తన ద్విచక్ర వాహనం పై కళాశాలకు వెళ్తుండగా.. నారపల్లిలోని నందనవనం పార్కు సమీపంలోకి రాగానే ముందుగా వెళ్తున్న ట్యాంకర్‌ను ఓవర్‌టేక్ చేసే క్రమంలో అదుపుతప్పి ట్యాంకర్ కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన సాయి గణేశ్ అక్కడిక్కడే మృతి చెందాడు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఐఆర్ఎస్ అధికారి అంటూ బురిడీ..

బంజారాహిల్స్, ఏప్రిల్ 6 : ఆదాయపు పన్ను శాఖలో పనిచేస్తున్న అధికారి అంటూ ఓ మసాజ్ సెంటర్‌కి వెళ్లి ఉచితంగా సేవలు అందించాలంటూ దబాయించిన వ్యక్తిపై ఫిలింనగర్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... ఫిలింనగర్‌లో ఉన్న బోధి వెల్‌నెస్ స్పాకు శుక్రవారం సాయంత్రం ఓ వ్యక్తి వచ్చాడు. తన పేరు వీఎస్.భరత్ భూషణ్ అని, తాను ఐఆర్ఎస్ అధికారిగా పరిచయం చేసుకున్నాడు. ఆదాయపు పన్ను శాఖలో జాయింట్ కమిషనర్‌గా పనిచేస్తున్నానని నమ్మబలకడంతో పాటు ఓ ఐడీ కార్డును సైతం చూపించాడు. వెల్‌నెస్ స్పాలో కొన్ని సేవలు పొందిన అనంతరం బిల్లు చెల్లించలేదు. దీంతో సిబ్బంది అతడి గురించి ఓనర్‌కు చెప్పారు. వాకబు చేయగా అతడు ఐటీశాఖ అధికారి కాదని తెలిసింది. దీంతో స్పా ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐపీసీ 170,419,420,467 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మాధవీలతకు వై ప్లస్ సెక్యూరిటీ

సిటీబ్యూరో, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగనున్న కొంపల్లి మాధవీలతకు వై ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తూ కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాధితులు

స్థలాల పేరుతో మోసం..

న్యాయం చేయాలంటున్న బాధితులు

ఖైరతాబాద్, ఏప్రిల్ 6: స్థలాలపై పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలొస్తాయని నమ్మించి తమను ఓ సంస్థ మోసం చేసిందని బాధితులు వాపోయారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం జాతీయ బీసీ రాజ్యాధికార మహిళా సంక్షేమ సంఘం, బాధితుల పోరాట కమిటీ, మదర్ వెల్ఫేర్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ రాజ్యాధికార మహిళా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షురాలు రోజా నేత, బాధితుల పోరాట కమిటీ సభ్యులు రమేశ్, హరిప్రియ, కార్తిక్ నాగరాజు మాట్లాడుతూ.. 2020-21లో జేవీ బిల్డర్స్ పేరుతో బోడుప్పల్‌లో ఓ సంస్థను స్థాపించారని, ల్యాండ్ రెంటల్ స్కీమ్ పేరుతో ప్రచారం చేశారన్నారు. ఆ సంస్థకు సంబంధించిన కొందరు ఏజెంట్లు వివిధ కాలనీ, బస్తీల్లో ఉన్న ప్రజలకు స్థలాలపై పెట్టుబడి పెడితే అధిక లాభాలొస్తాయని చెప్పారని, వారి మాటలను నమ్మి సుమారు 2వేల మంది ఒక్కొక్కరు రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పైగా అడ్వాన్స్‌గా డబ్బులు చెల్లించారని తెలిపారు. పది నెలల్లో లాభాలు వస్తాయని చెప్పారని, తీరా సంస్థ కార్యాలయానికి వెళ్లి చూడగా తాళాలు వేసి ఉన్నాయన్నారు. తాము మోసపోయామని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించి తమకు న్యాయం చేయాలని, బాధ్యులను శిక్షించాలని కోరారు.

డిగ్రీలో పాత బ్యాచ్‌లకు వన్ టైం చాన్స్

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 6: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కోర్సులు పూర్తి చేసి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు మిగిలిపోయిన వారికి వన్‌టైమ్ చాన్స్ కల్పించినట్లు ఓయూ పరీక్షల విభాగం, కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. 2016వ సంవత్సరం తరువాత ఆయా కోర్సుల్లో చేరినవారు సైతం తమ బ్యాక్‌లాగ్ పరీక్షలకు హాజరయ్యేందుకు అవకాశమిచ్చామన్నారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ తదితర కోర్సుల అన్ని సెమిస్టర్ల పరీక్షా ఫీజును ఈ నెల 15వ తేదీలోగా, రూ.500 అపరాధ రుసుముతో కలిపి 22వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని సూచించారు. అన్ని కోర్సుల పరీక్షలకు సాధారణ పరీక్షా ఫీజుతో పాటు ఒక్కో పేపర్‌కు రూ.2,000 పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న సిలబస్ ప్రకారం వారు పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. వివరాలకు www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

కుటుంబ గొడవల నేపథ్యంలో

వ్యక్తి ఆత్మహత్య

ఎల్బీనగర్ , ఏప్రిల్ 6: కుటుంబ గొడవల నేపథ్యంలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం... మోహన్‌నగర్ గ్రామానికి చెందిన దేరంగుల జంగయ్య కుమారుడు నరేశ్ (33) న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. నరేశ్‌కు బీఎన్‌రెడ్డినగర్‌కు చెందిన శిరీషతో మూడున్నరేండ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ప్రస్తుతం 9 నెలల పాప ఉంది. భార్యాభర్తల మధ్య తరుచు గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో నరేశ్‌ను 2024 జనవరిలో సమస్యను పరిష్కరించుకునేందుకు రావాలని కుటుంబ సభ్యులు కోరారు. నగరానికి వచ్చిన నరేశ్ పెద్దల సమక్షంలో మార్చిలో పంచాయితీ నిర్వహించారు. ఈ పంచాయితీలో ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. అనంతరం భార్యను తన ఇంటికి రావాలని కోరగా భార్యతో పాటు వారి బంధువులు నిరాకరించడంతో మానసిక వేదనకు గురైన నరేశ్ శనివారం తన ఇంట్లోని బెడ్‌రూంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి సోదరుడు నవీన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL



★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్రు: 9392468282, 8333030227. NT-327882

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/-చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-328116

TOURS & TRAVELS

★05/05/24 - అయోధ్య, నైమిశారణ్యం, కాశీ, నేపాల్, ప్రయాగ, ముక్తినాథ్ యాత్ర. A/C రైలు, బస్సు, భోజనం + వసతి + 14 రోజులు. భాగ్యలక్ష్మి టూర్స్ # 9397617094. NT-311885

★18/05 - 8 జ్యోతిర్లింగాలు, 4 ధ్వాదశలు, సముద్రంలో పవిత్రంగాలు 13 రో॥, 22 యా॥; ★08/06 - రామేశ్వరం, అరుణాచలం 22 యా॥, 10 రో॥; ★26/06 - ద్వీపీ, హరిద్వార్, బద్రీ, కేదార్ 14 రో॥; ★07/09 - కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★25/01/2025 - గిరిజాదేవి, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. మీకు కావలసిన యాత్రలకు సంప్రు॥ భాస్కరరావు, 9848486847. NT-319796

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

FINANCIAL SERVICES

★With / Without Income Proof & Building Permission Plan. Plot / House Purchase / Constn. / Mortgage / Takeover & Topup / NRI / Existing Industry with Latest 1 Yr. Registered Documents & without Old Link Documents can be processed. Ultimate Finsers. Ph: 9246578746. NT-313899

BUSINESS OFFER

★ఒకసారి పెట్టుబడి పెట్టి, ప్రతిరోజూ లాభాలు పొందండి మరియు మీ సొంత వ్యాపారం కూడా చేసుకోవచ్చు. ఆఫీస్ నాగోల్: 9381721590. NT-340411

PLOT FOR SALE

★Open Plot 100 Sq.yards, East Facing @ Gundlapochampally, Opp: HP Petrol Pump Lane. Ph: 7330606569. NT-00087

★Shamirpet, Medchal Dist. 194 Sq.yards Plot for Sale: Akshita Inspiring Edge, Plot No. 44, HMDA Fully Developed Layout. Ph: 9703544199. NT-328327

★యాప్రాల్ బాలాజీ నగర్‌లో తూర్పు ఫేసింగ్, 150 చ॥గ॥ల స్థలం మరియు అందలి నిర్మించిన 2 Asbestors రూములతోసహా అమ్మకం. డైరెక్ట్: 9949954009. NT-311812

PLOT FOR SALE

★రామోజీ ఫిల్మ్‌సిటీ దగ్గర, అబ్దుల్లాపూర్‌మెట్ X రోడ్, కావాడిపల్లి రోడ్‌లో HMDA లేఔట్ All Devps., Gated Community వెంచర్, ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చు. బ్యాంక్ లోన్. సంప్రు: 7095344396. NT-319999

★HMDA Approved Affordable Plots for Sale Near AIIMS, Bibi Nagar, 160 to 200 Sq.yds. Contact: 6300623310, 6302061711. NT-716

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★ఇప్పుడే ఇల్లు కట్టుకుని ఉండే విధంగా లేదా రెంటుకు ఇచ్చుకునే అవకాశం All Devps.తో, బ్యాంకు లోన్‌తో, తక్కువ ధరలో ప్లాట్లు కలవు. ఉగాది పర్వదినం సందర్భంగా మొదటి 5 మందికి Kg. వెండి ఉచితం. సంప్రు: 6309771255. NT-328115

★బీబీనగర్ to అనంతారం, కేసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥కే॥ 4,000/- మాత్రమే. స్పా॥రి॥: 9032677876. NT-320389

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-327981

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో పుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్రు: 9949695027. NT-311878

HMDA PLOTS

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-340401

FARM PLOTS FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

PLOT FOR BUY/SALE

★పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్లు, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒవేర, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

PLOTS AND HOUSES FOR SALE

★*Plots and Houses for Sale*. Location: Nagi Reddy Colony, Kistamma Enclave, Alwal, Hyd. *8328121841*. NT-327880

కమర్షియల్ ప్రాపర్టీ SALE

★ABIDS Surylok Complex, 600 Sft. N/F, Ground Floor Shop for Sale. Suitable: Showroom, Office, Stationary & Beauty Parlour etc. Parking for Staff, Client's: 9849039094. NT-311822

FLAT FOR SALE



★Kukatpally Pragathi Nagar 2BHK Flats 50 Lakhs, 3BHK Flats 66 Lakhs, Occup: 25 Months Villas Dundigal ORR Exit 5. Rs. 1.20 Crores. Kamkole Sadashivpet Lemon Tree Resorts DTCP RERA Plots Bank Loans. Wanted Marketing Associates, Teams, Commission basis. Contact: 7416613247. NT-327857

★Ready to move: 3BHK Flats for Sale, 1900 Sft. @ Medipally Near Warangal Highway. Contact: 6300623310, 6302061711. NT-717

★Ready to move: 2/3 BHK 1065 to 1435 Sft. Flats @ Ameenpur, Chanda Nagar, Gated community, All Modern Amenities. Ph: 7411588999. NT-311883

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadi guda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

HOUSE FOR SALE OR RENT

★Independent House for Sale and Rent with All Emineties at Banjara Hills. Contact: 9000755155, 7013188948. NT-327876

HOUSE FOR SALE

★దిల్‌సుఖ్‌నగర్ ఏరియాలో 130 గజాల స్థలంలో నిర్మించబడిన ఇండిపెండెంట్ హౌస్ కావలెను. రన్నింగ్ కండిషన్‌లో ఉన్న హాస్టల్ లీజుకు తీసుకోబడును. Ph: 7670882526. NT-327988

★పఠాన్ చెరువు దగ్గర ఇంద్రేశంలో 144 చ॥గ॥లో రెడీ టూ ఆక్యుపై, 2BHK ఇండిపెండెంట్, కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు (ఖరీదు 92 లక్షలు). 9390024158, 9381562113. NT-328317

WANTED

★పెస్ట్ కంట్రోల్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం కలిగిన టెక్నీషియన్స్ కావలెను. జీతం: 13000-15000, వెంటనే జాయినింగ్. Ph: 9032034035. NT-97076

★RTC X రోడ్స్, అశోక్ నగర్ బాయ్స్ హాస్టల్ వంటశాలలో వంటమనుషులుగా స్త్రీ/పురుషులు కావలెను. మంచి జీతం, ఉచిత వసతి+భోజనం. 9618940159 / 9292101119. NT-328967

WANTED

★జూబ్లీహిల్స్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. నెలకు జీతం: 20,000/-. మంచి ప